ప్రజాశక్తి
మంగళవారం 11 నవంబర్ 2025 5
కర్నూలు

ఉద్యమాలతో సమస్యలు పరిష్కారం

- పాలకుల కళ్లు తెరిపించాలి : గఫూర్ పిలుపు
- ఆదోనిలో కదంతొక్కిన ఎర్రసైన్యం
- సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం మహాధర్నా

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా.. సమస్యలు పరిష్కారం కావాలన్నా ప్రజా ఉద్యమాలతోనే సాధ్యమని, పాలకుల వైఖరిని ప్రశ్నించాలని, అప్పుడే కళ్లు తెరుస్తారని సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎంఎ.గఫూర్ సూచించారు. పశ్చిమ ప్రాంతం ఎడారిగా మారినా పాలకుల్లో చలనం లేదని పశ్చిమ ప్రాంత సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు పెద్దకడబూరు, కోసిగి, ఆదోని, ఆస్పరి, ఆలూరు, కౌతాలం మండలాలు, ఆదోని పట్టణం సమగ్ర అభివద్ధి కొరకు ఈనెల 9, 10 తేదీలలో ప్రత్యేక జీపుజాతాలు ,పాదయాత్ర చేపట్టారు. ఆదోనిలోకి నాలుగు దిక్కుల నుంచి వచ్చిన జాతాలకు స్వాగతం పలికారు. ఆదోని కొత్త బ్రిడ్జి నుంచి భీమాస్ కూడలి మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే ఎంఎ.గఫూర్, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, కార్యదర్శివర్గ సభ్యులు రాధాకృష్ణ, నారాయణ, అంజిబాబు, సిపిఎం సీనియర్ నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు. ప్రదర్శన అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కర్నూలు జిల్లా ప్రత్యేకంగా పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి నోచుకోక వలసలకు కేంద్రంగా మారిందన్నారు. ఒకప్పుడు రెండో బొంబాయిగా నిత్యం కార్మికులతో కళకళలాడిన ఆదోని ఉనికి కోల్పోయిందని తెలిపారు. ఉన్న పరిశ్రమలు మూతపడడమే కానీ కొత్తగా రావడం లేదన్నారు. ఆలూరు, హోళగుంద, చిప్పగిరి, హాలహర్వి, కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, ఆస్పరి, ఆదోని మండలాల ప్రజలు కేవలం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వందల టిఎంసిల నీళ్లు వృథాగా సముద్రం పాలవుతున్నా పాలకుల్లో చలనం రావడం లేదని విమర్శించారు. హగరి నదిపై వేదవతి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే నాలుగు టిఎంసిలతో 80 వేల ఎకరాలకు సాగునీరు, 200 గ్రామాలకు పైగా తాగునీరు అందించడానికి అవకాశం ఉందన్నారు. నగరడోనా రిజర్వాయర్ నిర్మాణాన్ని ఎందుకు పూర్తి చేయడం లేదని నిలదీశారు. కౌతాళం మండలం మేలిగనూరు నుంచి తుంగభద్ర నది ద్వారా వరద కాలువ నిర్మిస్తే సాగు, తాగునీటికి నీటిని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణం సర్వేలకే పరిమితమైందన్నారు. ఈ ప్రాంతంలో సాగునీరు ప్రాజెక్టులు లేక, ఉపాధి లేక ప్రతేడాది దాదాపు 5 లక్షల మంది వలస వెళ్తున్నారని తెలిపారు. పాలకుల వైఫల్యమే దీనికి కారణమన్నారు. ఆదోని పట్టణంలో ప్రభుత్వ నిరాధారణతో జిన్నింగ్, ప్రెస్సింగ్, ఆయిల్ మిల్లులు మూతపడి కార్మికులు వీధుల పాలయ్యారని, కొత్త పరిశ్రమలు నెలకొల్పాలని తెలిపారు. దేశంలోనే నాణ్యమైన ఉల్లి, టమోటా పండించే భూమి, రైతులు ఈ ప్రాంతంలో ఉన్నారని, వారు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో పెట్టిన ఖర్చు కూడా రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వం వైద్య కళాశాల నిర్మాణం కోసం నిధులు కేటాయించి 80 శాతం పూర్తి చేసిందని, మిగిలిన 20 శాతం ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయకపోగా దానిని ప్రయివేట్‌కు అప్పజెప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో మండల కేంద్రం నుంచి గ్రామాలకు రోడ్లు వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. ఈ రోడ్లకు మరమ్మతులు చేయడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. వివిధ మండల, పట్టణ కార్యదర్శులు లింగన్న, లక్ష్మన్న, ఈరన్న, తిక్కన్న, బాలకృష్ణ, హనుమంతు, గోవిందు, రాముడు, నాయకులు మల్లయ్య, గోపాల్, తిప్పన్న, ముక్కన్న, రామాంజనేయులు, వీరారెడ్డి, వీరేష్, శ్రీనివాసులు, వెంకటేష్, నారాయణస్వామి, రాముడు, రంగస్వామి నాగరాజు, అజీమ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మహాధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఎంఎ.గఫూర్

రీ ఓపెన్ కేసులుండకూడదు

- కలెక్టర్ డా.ఎ. సిరి , - డిఎస్ఒకు మెమో జారీ
- గ్రీవెన్స్‌లో బాధితుల నుంచి అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పిజిఆర్ఎస్‌లో వచ్చినఅర్జీలను సంబంధించిన కేసులను రీఓపెన్ ఉండకూడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. బాధితుల నుండి వచ్చిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈనెల ఏడు నాటిక డిఎస్ఒ సెలవు గడువు ముగియడంతో ఇంకా ఎందుకు రాలేకపోయారని జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆయనకు మెమో జారీ చేయాలని డిఆర్ఒను ఆదేశించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ హెల్త్‌లో రీఓపెన్ శాతం 50 శాతం ఉందన్నారు. రీ ఓపెన్ కేసులు ఉండకూడదన్నారు. రీ ఓపెన్ కేసుల జీరో శాతం ఉండాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్‌లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు. సిఎంఒ గ్రీవెన్స్‌లకు సంబంధించి త్వరగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్‌కమర్, డిఆర్ఒ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ డాక్టర్ సిరి

ట్రిపుల్ ఐటి డిఎంతో ఆర్‌యు ఒప్పందం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యా, పరిశోధన సహకారానికి కర్నూలులోని ట్రిపుల్ ఐటి డిఎం, రాయలసీమ విశ్వవిద్యాలయం విద్యా సంస్థలు సోమవారం అవగాహన ఒప్పందాల పై సంతకాలు చేశాయి. ట్రిపుల్ ఐటి డిఎం డైరెక్టర్ ప్రొఫెసర్ బిఎస్ మూర్తి, రాయలసీమ వర్సిటీ వాయిస్ ఛాన్సలర్ వెంకట బసవరావు, రిజిస్ట్రార్ బి.విజయ్ కుమార్ నాయుడు ఉన్నారు. ప్రధానంగా అవగాహన ఒప్పందంలో ఉమ్మడి పరిశోధన, పాఠ్యాంశాల అభివృద్ధి, అధ్యాపకులు, విద్యార్థుల మార్పిడి, కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చెయిన్, ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీ వంటి వాటిలో చొరవ చూపేందుకు చర్యలు తీసుకుంటారు. స్టార్టప్ ఇంక్యుబేషన్‌కు మద్దతు ఇవ్వడానికి, వర్క్‌షాప్‌లు, సమావేశాలను నిర్వహించడానికి రెండు విద్యాసంస్థలూ అంగీకరించాయి. ఉమ్మడి పరిశోధన నిధులను కోరడానికి కూడా రెండు విద్యాసంస్థలు కలిసి పనిచేస్తాయి. ఈ అవగాహన ఒప్పందం రెండు సంవత్సరాల పాటు చెల్లుబాటులో ఉంటుంది.

నిరసననుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కాంట్రాక్ట్ ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఎఎన్ఎం-2 యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం జెసి నూరుల్ కమర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎపి గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఎఎన్ఎం-2 యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు రవీనజ్యోతి, సిఐటియు నగర అధ్యక్షులు నగేష్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న 1300 మంది ఎఎన్ఎం-2ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కోవిడ్ కాలంలోనూ క్షేత్రస్థాయిలో ఎఎన్ఎంలు సేవలందించారన్నారు. 2 ఎఎన్ఎంలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తిచేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా లివర్క్ ఎడ్జెస్ట్‌మెంట్ పేరుతో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న 2 ఎఎన్ఎంలను సుదూర ప్రాంతాలకు, ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన వేరే జిల్లాలకు బదిలీచేశారన్నారు. దీని వలన దాదాపు మూడేళ్ల ఆర్థికంగానే కాక మానసికంగాను రెండవ ఎఎన్ఎంలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో మాదిరిగా యూనిఫామ్, యూనిఫామ్ అలవెన్సులు చెల్లించాలి. సెకండ్ ఎఎన్ఎంలు చేస్తున్న వివిధ వర్క్‌కు సంబంధించిన ఇన్సెటివ్‌లను ఎఎన్ఎంలకే చెల్లించాలన్నారు. జిఓ నెం.60లో ఇచ్చిన విధంగా రూ.27,000 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర కోశాధికారి సాయిబాబా ఎఎన్ఎం 2లు హేమలత నాగలక్ష్మి అనురాధ బేబీ రాధమ్మ దామోదరమ్మ టికె. అనాథ, రమణమ్మ ఈశ్వరమ్మ, మల్లేశ్వరి, జమ్ములమ్మ తదితరులు పాల్గొన్నారు.

గడియారం ఆస్పత్రి ప్రయివేట్ పరం..!

- పిపిపి భాగస్వామ్యంతో పనులు
- పాలకుల నిర్లక్ష్యంతో పేదలకు వైద్యం దూరం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

బ్రిటిష్ కాలంలో 1878 నిర్మించిన గడియారం ఆసుపత్రి కర్నూలు నగరంలో పేదల ఆస్పత్రిగా పేరుగాంచింది. చాలామంది ఈ ఆసుపత్రిలోనే పురుడు పోసుకున్న వారు ఎందరో ఉన్నారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి ఒకప్పుడు రోగులతో కిటకిటలాడేది. నేడు పాలకుల నిర్లక్ష్యం వల్ల వెలవెల పోతుంది. ఈ ఆసుపత్రిలో అల్లోపతి, కుటుంబనియంత్రణ, అర్బన్‌హెల్త్ సెంటర్ లాంటివి ఉన్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఈ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది మాత్రం డిఎంహెచ్ఒ ఆధీనంలో ఉన్నవారు పని చేయాలి. ప్రభుత్వం ఈ ఆసుపత్రిలో వైద్యులను, నియమించకపోవడం మందులు సరఫరా చేయకపోవడంతో రోగులకు సేవలు కరువై నిర్లక్ష్యానికి గురైంది. ప్రస్తుత ప్రభుత్వం పిపిపి భాగస్వామ్యంతో వైద్యశాలను ఆధునీకరించే పనులు మొదలుపెట్టారు. ఆస్పత్రి నిర్వహణ అంత క్రెడాయి వారు చూసేందుకు, వైద్య సేవలు కిమ్స్ వైద్యశాల వారు నిర్వహించే విధంగా ఒప్పందం కుదుర్చుకొని పనులు ప్రారంభించారు. పనులు పూర్తయి వైద్యులు వచ్చి ఇక్కడ వైద్య సేవలు అందిస్తే పేద ప్రజలకు వైద్యం అందకపోగా పేద ప్రజలందరినీ ప్రయివేటు వైద్యశాలలకు పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. పాతబస్తీలోనే ఈ గడియారం ఆసుపత్రి 12 వార్డుల పరిధిలోని జనాభా సుమారు రెండు లక్షల పైన ఉంది. ఇక్కడ ఎక్కువగా ఆటోడ్రైవర్లు, మట్టి పని, చేతివృత్తులు, భవన నిర్మాణ కార్మికులు , బడుగు బలహీన, మైనారిటీ, చిరు వ్యాపారస్తులు ఎక్కువగా నివాసం ఉంటున్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించి మెప్పు పొందాలని ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడంతో జబ్బులతో ప్రయివేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు వైద్య సేవల కోసం వెళితే ప్రజల నుండి లక్షలాది రూపాయల గుంజుతూ ప్రజల ప్రాణాలను తీస్తున్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల పెద్దఆసుపత్రికి వెళ్లాలంటే ఆటో ఖర్చులకే రూ.100 అవుతున్నాయి. ఇక్కడ వైద్యులను నియమించి ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

గడియారం ఆస్పత్రికి చేస్తున్న మరమ్మతులు

ప్రభుత్వమే నిర్వహించాలి

- ఎస్ఎండి.షరీఫ్, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు

పేదలకు వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. ప్రజలు ప్రయివేటు వైద్యశాలలకు వెళ్లడంతో పేద ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. వైద్య సేవల కోసం రోషన్ అనే చిన్నపిల్లవాడిని తీసుకొని వెళ్ళితే రూ.ఆరు లక్షలు తీసుకొని శవాన్ని చేతికి ఇచ్చారు. రెయిన్‌బో ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీకి మత్తుమందు ఎక్కువ ఇచ్చి చంపేశారు. జిబిఆర్‌లో మిడుతూరు మండలానికి చెందిన జమీల గర్భిణీ ప్రసవం కోసం చేరితే చంపి శవాన్ని చేతికి ఇచ్చారు. ఇలాంటి పరిస్థితిలో గడియారం ఆసుపత్రిలో ప్రభుత్వమే వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. పేద ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వమే కాపాడాలి.

పేదలకు న్యాయం చేయండి

- మహమ్మద్ ఆసిఫ్ బాషు, గని గల్లి

రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలు పాతబస్తీలో ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వమే గడియారం ఆసుపత్రిని నడిపి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలి. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయాలి. గడియారం ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకురావాలి

జేబులు ఖాళీ చేసుకుంటున్నారు

- మహమ్మద్ రఫీ పాతబస్తీ

పాతబస్తీలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు వైద్య సేవలు అని ప్రైవేటు ఆసుపత్రిలకు వెళితే జేబులు ఖాళీ చేసి పంపుతున్నారు. కేవలం ఒపికి 300 నుండి 500 వరకు లాగుతున్నారు. ప్రయివేటు వైద్యశాలకు రోగులు వెళితే వైద్యులు స్టెత్‌పెట్టరు నాడీ చూడరు... కళ్లచూడరు, నాలుక చూడరు. చేయిపట్టి నాడీ చూడరు. ఎక్స్‌రేలు, పరీక్షల పేరుతో వేలాది రూపాయలు గుంజుతున్నారు. మందుల చీటీరాసి సుమారు వేలరూపాలయల మందులు రాస్తున్నారు. పేద ప్రజల ఆరోగ్యం పరిరక్షించేందుకు ఉచిత వైద్యం అవసరం.

రూ.1.60 కోట్లతో అభివృద్ధి పనులు

పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గౌరు చరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు అర్బన్ 32వ వార్డు చెన్నమ్మ సర్కిల్, శర్మనగర్‌లో రూ.8 లక్షల విలువ గల డ్రైనేజీ పనుల నిర్మాణానికి భూమి పూజ కల్లూరు అర్బన్ 29వ వార్డ్ వివిఎస్ ఫంక్షన్ హాల్‌లో రూ.152 లక్షల విలువ గల డ్రైనేజీ కాలువలు, తాగు నీటి పైపు లైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులలో మ అభివృద్ధి పనులలో నాన్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి, టైలర్ నాగరాజు, రవి ప్రకాష్ రెడ్డి, ఎన్‌వి. రామకృష్ణ, ఎస్ కె శ్రీనివాసరావు, వీరేంద్ర, శైలజ యాదవ్, ప్రభాకర్ యాదవ్, గుణంపల్లి శ్రీనివాసరెడ్డి, వెంకటస్వామి, రాములమ్మ, పుల్లయ్య గౌడ్, కె.రామకృష్ణ, కె లింగన్న, శ్రీకాంత్, అయ్యపురెడ్డి, ఇబ్రహీం సంబంధిత మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

రసాయన ఉత్పత్తులను శాశ్వతంగా నిలిపివేయాలి

ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి

టిజివి. రాయలసీమ ఆల్కాలిస్ సంస్థ ప్రమాద కర విష రసాయనం పోలిఎతిలిన్ (పిటిఎఫ్ఇ) ఉత్పత్తిని శాశ్వితంగా నిలిపివేయాలని ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం కర్నూలులోని జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో నిర్వహించారు. ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ నుండి అనుమతులు పొందిన తర్వాత ఈ రసాయన ఉత్పత్తులను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు కంపెనీ యాజమాన్యం ప్రకటించిందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ రసాయనాల ఉత్పత్తులను ఎప్పుడో నిలిపి వేశారన్నారు. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర దుష్పరిణామాలను పరిగణలోకి తీసుకొని, హానికరమైన విష రసాయనాల ఉత్పత్తిని శాశ్వితంగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తాము ఉత్పత్తిని నిలిపివేస్తున్న విషయాన్ని టిజివి. యాజమాన్యం బహిరంగంగా పత్రికా ముఖంగా వివరణ ఇవ్వాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాము శాస్త్ర వేత్తలతో సంప్రదించి, జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. వివిధ సంఘాల నాయకులు రామకృష్ణారెడ్డి, మనోహర్, మాణిక్యం, జహంగీర్, సుంకన్న, హమీద్, అబ్దుల్ అజీజ్, నాగన్న, రత్నం ఏసేపు, నౌషాద్‌లు పాల్గొన్నారు.

అర్హులకు 2 సెంట్ల ఇంటిస్థలం ఇవ్వాలి

-టిట్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలి
-జగన్నాథ్ గట్టు ఇళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సచివాలయ అధికారికి వినతి ఇస్తున్న సిపిఎం నాయకులు

కర్నూల్ నగరంలోని 23వ వార్డు లో సిపిఎం వార్డ్ కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షల ఇవ్వాలని శ్రీరామ నగర్ 58,59 సచివాలయాల వద్ద ధర్నా చేశారు. వార్డు నాయకులు ఎస్ అజ్మత్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నానుద్దేశించి సిపిఎం న్యూ సిటీకార్యదర్శి టి.రాముడు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ నరసింహులు, నగర నాయకులు సి.శేషాద్రి మాట్లాడారు. డబ్బులు కట్టిన లబ్ధిదారులకు వెంటనే టిట్కో ఇళ్లను పూర్తి చేసి ఇవ్వాలని, జగన్నాథ్ గట్టు దగ్గర ఇళ్ల నిర్మాణానికి రుణాలు మంజూరు చేసి మౌలిక సదుపాయాలు క కల్పించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.3వేల ఇస్తామని మాట తప్పిందన్నారు. 18 సంవత్సరాలు దాటిన మహిళలకు నెలకు రూ.1500 ఇవ్వలేదన్నారు. కరెంటు చార్జీలు పెంచము తగ్గిస్తామని పెంచిభారాలు వేశారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులైన పేదలకు రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షలు మంజూరు చేయాలన్నారు. జగన్నాథ గట్టులో 2008 లో అప్పటి ఎమ్మెల్యే ఎంఎ.గఫూర్ పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం నుండి 8వేల మందికి ఇప్పించారన్నారు. ఇంటి నిర్మాణాలు చేపట్టి కొన్ని ఇండ్లు పూర్తి అయ్యాయని, కొన్ని ఇండ్లు లెంటల్ లెవెల్ స్లాబ్ లెవెల్ బేస్ మట్టం లెవెల్ లో నిర్మాణాలు జరిగాయన్నారు. ఆ తరువాత వచ్చిన వైసిపి, టిడిపి ఎమ్మెల్యేలు ఎవరు జగన్నాథ్ గట్టు ఇళ్ళ వైపు చూడకపోవడం వలన మొండి గోడల వలె నిలిచిపోయాయన్నారు. టిట్కో ఇళ్ల కోసం ఒక్కొక్కరు లబ్ధిదారుడు రూ.50,000, రూ.లక్ష డిపాజిట్ చెల్లించి పది సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు వైసిపి, టిడిపి ప్రభుత్వాలు పూర్తి చేసి ఇవ్వడంలో ఘోరంగా విఫలం చెందాయన్నారు. ధర్నా అనంతరం 58, 59 సచివాలయ అధికారులు ప్లానింగ్ సెక్రటరీ నరసమ్మ, విఆర్ఒ రేంచల్ మేడమ్‌లకు వినతి పత్రాలను అందజేశారు. సచివాలయ అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఐద్వా సంఘం వార్డు కార్యదర్శి ఆర్.నళిని, అధ్యక్షురాలు కె.నాగజ్యోతి హుస్సేన్‌బి, నరసమ్మ, సిపిఎం వార్డ్ నాయకులు సి.శ్రీనివాసులు, జి. లక్ష్మన్న, పి. బాబురావు, వై. జాన్సన్, జి. వెంకటేశ్వర్లు, కే జానకి రామ్ పాల్గొన్నారు.

పోలీస్ గ్రీవెన్స్‌కు 99 ఫిర్యాదులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరిం చాలని పోలీసుఅధి కారులను జిల్లా ఎస్పి ఆదేశించారు. కర్నూలు ఎస్పి క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పి విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించారు. ఫిర్యాది దారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. సోమవారం మొత్తం 99 ఫిర్యాదులు వచ్చాయి. చట్ట ప్రకారం విచారించి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పి విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. అడిషనల్ ఎస్పి. హుస్సేన్‌పీరా, సిఐలు శివశంకర్, రామకృష్ణలు పాల్గొన్నారు.

తైక్వాండో క్రీడాకారులకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అభినందించారు.. కలెక్టరేట్ సునయన ఆడి టోరియం లో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఇటీవల రాష్ట్ర స్థాయి కడప జిల్లా రై ల్వే కోదూరు లో నిర్వహించిన బాలికల విభాగం అం డర్ 19లో డి. సుగందిని వెండిపతకం, యు.ఇంద్రాణి కాంస్య పతకం సాధించారు. ఏలూరులో నిర్వహించిన అండర్ 17 విభాగంలో బి.లేఖ్యశ్రీ చందన వెండిపతకం, ఎంఆర్.నక్షత్ర కాంస్య పతకం సాధించారు. బాలుర విభాగంలో డి.రేవంత్ కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచిసాధన చేయించి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని పతకాలు వచ్చేలా కృషి చేసిన కోచ్ జి.షబ్బీర్ హుస్సేన్‌ను అభిందించారు. ముఖ్యంగా బాలికలను ఈ స్థాయికి తేవడం గొప్ప విషమన్నారు. ప్రస్తుత సమాజంలో బాలికలకు టైక్వాండో లాంటి క్రీడలు సాధన చేయడం చాలా ముఖ్యమన్నారు. డిఇఒసామ్యూల్‌పాల్ కూడా క్రీడాకారులను అభినదించారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ ఎం ఎస్. శ్రీనివాసరెడ్డి, డిఎస్‌డిఒ భూపతిరావు, అండర్19 సెక్రటరీ కె.రాఘవేంద్ర, అండర్ 17 సెక్రెటరీ టి.కృష్ణ, క్రీడా కారుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

తైక్వాండో క్రీడాకారులతో కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, డిఎస్‌డిఒ భూపతి

మాట్లాడుతున్న మంత్రి టిజి.భరత్ , వేదికపై కలెక్టర్ డాక్టర్ సిరి, జెసి నూరుల్ కమర్

ఎసిబి క్యాంపుల్లో హైకోర్టు బెంచ్

మంత్రి టిజి భరత్ వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరం లోని ఎ, బి,సి క్యాంపుల్లో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుకు తగిన భూమిని గుర్తించాలని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టిజి. భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుకు భూమి గుర్తింపు అంశంపై జిల్లా కలెక్టర్, జాయింట్‌కలెక్టర్‌తో మంత్రి టిజి.భరత్ సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఆ మేరకు ప్రజలందరికీ అందుబాటు లో ఉండే విధంగా హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు కర్నూలు నగరం లోని ఎ, బి, సి క్యాంపుల్లో ఎక్కడ అనువుగా ఉంటే అక్కడ భూమిని గుర్తించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఒ వెంకట నారాయణమ్మ, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, కర్నూలు ఆర్‌డిఒ సందీప్ కుమార్, ఆర్అండ్‌బి ఇఇ సునీల్‌రెడ్డి, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అచ్చెన్నాయుడుకు కలెక్టర్ స్వాగతం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కె.అచ్చెన్నాయుడు సోమవారం కర్నూలుకు చేరుకున్నారు. కర్నూలు మౌర్య ఇన్‌లో ఉన్న మంత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, మార్క్‌ఫెడ్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్‌లతోపాటు ఇతర టిడిపి నాయకులు కలిశారు. మంగళవారం ఓర్వకల్ విమానాశ్రయంలో జరిగే పైలట్ల శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.

మంత్రి ని కలిసిన ఎంపి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : జిల్లా వ్యవసాయ రంగ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు. జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు మౌర్య ఇన్‌కు చేరుకున్న మంత్రిని ఎంపీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన పలుఅంశాలపై ఆయనతో చర్చించారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని 24వ వార్డులో ఎమ్మెల్యే బీవీ పర్యటించారు. స్థానిక నాయకులతో కలిసి వార్డులో తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా వినతులను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

రేషన్ బియ్యం పంపిణీని అడ్డుకున్న తమ్ముళ్లు

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని కోల్మన్ పేట గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీని సోమవారం రాత్రి సమయంలో తెలుగు తమ్ముళ్లు అడ్డుకున్నారు. డీలర్ మారెన్న మాట్లాడుతూ... గతంలో తనను మూడుసార్లు అధికారులు సస్పెండ్ చేశారని, కోర్టుకు వెళ్లి ఆదేశాలు తీసుకున్నట్లు తెలిపారు. జలివేల గ్రామానికి చెందిన కొంతమంది కూటమి నాయకులు తనను వ్యక్తిగతంగా ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. సోమవారం రాత్రి ఇద్దరు వీఆర్ఓలు, ఒక వీఆర్ఏ ఆధ్వర్యంలో రేషన్ పంపిణీ చేసే సమయంలో తెలుగు తమ్ముళ్లు వచ్చి అడ్డుకోవడంతో తను షాపునకు తాళం వేసి వెళ్లిపోయినట్లు తెలిపారు. అధికారులు చొరవ చూపి గ్రామంలో రేషన్ పంపిణీ సజావుగా సాగే విధంగా చూడాలని గ్రామస్తులు కోరారు. తహశీల్దార్‌ను వివరణ కోరగా... గ్రామానికి చెందిన డీలర్ కోర్టుకు వెళ్లారని, కోర్టు ఆదేశాల ప్రకారమే రేషన్ పంపిణీ చేయాలని చెప్పామని అన్నారు. డీలర్‌కు, గ్రామస్తులకు మధ్య సరిగా లేదని, పూర్తిస్థాయి విచారణ చేపట్టి ప్రజా పంపిణీ వ్యవస్థను సజావుగా జరుపుతామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది, గొడవలు లేకుండా చూసేందుకు కృషి చేస్తామన్నారు.

ముగిసిన పాదయాత్ర : సిపిఎం

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరి మండలాన్ని వేదవతి ప్రాజెక్టులో చేర్చాలని సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా ముగిసిందని సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. వేదవతి ప్రాజెక్టును 8 టిఎంసిలకు పెంచి, పందికోన రిజర్వాయర్ నుంచి పైపులైన్ ద్వారా ఆస్పరి మండలానికి సాగు, తాగునీరందించాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి వర్గసభ్యులు రంగస్వామి, రామాంజినేయులు, రవి పాల్గొన్నారు.

'పాత్రికేయులపై దాడులు అమానుషం'

ప్రజాశక్తి - దేవనకొండ

సమాజంలో జరిగే వాస్తవాలను పత్రిక రూపంలో రాస్తే పాత్రికేయులపై దాడులు చేయడం అమానుషమని ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు ఖాసీం, వెంకటేష్ తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని చిలమత్తూరు మండలం ప్రజాశక్తి విలేకరిపై జరిగిన దాడికి నిరసనగా ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిలమత్తూరు మండలంలో అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు సిసి రోడ్డు నిర్మాణం నాసిరకంగా చేపట్టారు. పత్రికలో ప్రచురించడంతో ఆయనపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఇలాంటి దాడులు జరగకుండా దాడులకు పాల్పడిన వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పాత్రికేయులు నాగరాజు పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయ ఎఒగా శ్రీనాథ రెడ్డి

ప్రజాశక్తి - గోనేగండ్ల

గోనేగండ్ల ఎంపిడిఒ కార్యాలయ పరిపాలన అధికారి (ఎఒ)గా కె.శ్రీనాథరెడ్డి సోమవారం విధుల్లో చేరారు. ఆత్మకూరు కాలం జిల్లా పరిషత్‌లో పని చేసిన శ్రీనాథరెడ్డి ఇక్కడి నుంచి బదిలీపై గడివేముల ఎంపిడిఒ కార్యాలయంలో సుమారు ఏడాది పాటు సీనియర్ అసిస్టెంట్‌గా పని చేశారు. అక్కడి నుంచి ప్రమోషన్ పొంది ఎఒగా గోనేగండ్ల ఎంపిడిఒ కార్యాలయంలో విధుల్లో చేరారు. ఎఒగా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ రెడ్డిని ఎంపిడిఒ మణిమంజరి, డిప్యూటీ ఎంపిడిఒ అనంతశయనం, సీనియర్ అసిస్టెంట్ శ్యామల, సిబ్బంది స్వాగతం పలికారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : టిడిపి

ప్రజాశక్తి - కౌతాళం

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప తెలిపారు. మండలంలోని కుంటనహాలు గ్రామానికి చెందిన రుద్రగౌడ్ అనారోగ్యంతో ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. వారు సిఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు చెన్న బసప్ప రూ.1,58,375 చెక్కును రుద్ర గౌడ్ కుమారుడు అరుణ్ కుమార్‌కు అందజేశారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, దమ్మూరిన్ని సర్పంచి రమేష్ గౌడ్, కుంటనహాలు మాజీ సర్పంచి దొడ్డన గౌడ్, సిద్ధు, మంజునాథ్, రాజాబాబు, సోమన్న, భీమయ్య, కోడిగుడ్ల రామాంజి, పూగ్గి నాగప్ప పాల్గొన్నారు.

చెక్కును పంపిణీ చేస్తున్న నాయకులు

జాబ్ కార్డుల తొలగింపుపై ఆగ్రహం

- ఎంపిడిఒకు ఫిర్యాదు చేసిన అలువాల గ్రామస్తులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉపాధి హామీ చట్టం పనులకు వెళ్లి గ్రామంలోనే ఉండాలని ప్రభుత్వం, అధికారులు నిత్యం చెబుతున్నారు. అందుకనుగుణంగా గ్రామంలోనే పని కావాలని అడిగిన ప్రతి ఒక్కరికీ వెంటనే జాబ్ కార్డులు మంజూరు చేయాలని కూడా చెబుతున్నారు. గోనెగండ్ల మండలం అలువాల గ్రామంలో సిబ్బంది అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. జాబ్ కార్డులోని కూలీల ఇంటింటికీ వెళ్లి ఈకేవైసీ చేయాల్సి ఉంది. సిబ్బంది నిర్లక్ష్యమో.. సంబంధిత అధికారుల అలసత్వమో క్షేత్ర సహాయకుడు, ఉపాధి సిబ్బంది జాబ్ కార్డుదారుల ఇళ్లకు వెళ్లకుండా.. పూర్తిస్థాయిలో పరిశీలించకుండా దానే సుమారు 404 జాబ్ కార్డులను వివిధ కారణాలతో తొలగించినట్లు గ్రామస్తులు వాపోతున్నారు. దీనిపై ఆగ్రహం చెంది సోమవారం గోనెగండ్ల ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ మణి మంజరికి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. మండలంలోని అలువాల గ్రామంలో 877 జాబ్‌కార్డులు ఉన్నాయి. ఇందులో 1,465 మంది కూలీలు పని చేస్తున్నారు. గ్రామంలోని జాబ్ కార్డుదారుల ఇళ్లకు వెళ్లి ఈకేవైసీ చేయాల్సిన సిబ్బంది ఆ ప్రక్రియను చేయకుండానే 404 జాబ్ కార్డుల నుంచి 202 మంది కూలీలను తొలగించారు. కొంతమంది పనులకు రావడంలేదని ఆసక్తి లేదని, మరి కొంతమంది గ్రామాన్ని వదిలి వలస వెళ్లినట్లు రకరకాల కారణాలు చూపి తొలగించారు. 262 కార్డులో నుంచి రంగన్న భార్య మద్దమ్మను, 284 కార్డు నుంచి మున్నా సాహెబ్ భార్య ఫాతిమాబీని పనికి రావడం లేదని తొలగించారు. జాబ్ కార్డు నెంబరు 184 నుంచి 96 శాతం హాజరు ఉన్నప్పటికీ పనికి రావడం లేదనే కారణంతో మునెప్పను తొలగించారు. అలాగే కార్డు 15 నుంచి బాలయ్య భార్య సుంకులమ్మను, 1,370 కార్డు నుంచి వినోద్‌ను, 547 కార్డు నుంచి హనుమక్కను, 1,330 కార్డు నుంచి సుజాతను తొలగించారు. రోజూ క్రమం తప్పకుండా ఉపాధి పనులకు వెళ్లే జాబ్ కార్డుదారులు కొంతమంది గ్రామంలోని మరో క్షేత్ర సహాయకుని వద్ద ఈకేవైసీ చేయించుకోవడానికి వెళితే అసలు విషయం బయటపడింది. తమకు తెలియకుండానే జాబ్ కార్డుల నుంచి తొలగించారని గ్రామస్తులు తెలుసుకున్నారు. ఆగ్రహం వ్యక్తం చేస్తూ గోనెగండ్ల ఎంపిడిఒ కార్యాలయానికి చేరుకుని ఉపాధి హామీ సిబ్బందితో వాదనకు దిగి ఎంపిడిఒ మణి మంజరికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి తగిన చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ హామీ ఇచ్చారు.

ఎంపిడిఒకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

రోజూ పనికి వెళ్తున్నా తొలగించారు

- మునెప్ప, అలువాల గ్రామం

నా జాబ్ కార్డు నెంబరు 184. నేను రోజూ క్రమం తప్పకుండా ఉపాధి పనులకు వెళ్తాను. నా హాజరు శాతం పరిశీలిస్తే 96 శాతం ఉంది. ఇవేమీ పరిశీలించకుండానే ఉపాధి హామీ సిబ్బంది జాబ్ కార్డు నుంచి నన్ను తొలగించారు. అధికారులు తగిన చర్యలు చేపట్టాలి.

వారం రోజుల్లో చర్యలు తీసుకుంటాం

- ఎంపిడిఒ మణిమంజరి

క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే జాబ్ కార్డులు, కార్డుల నుంచి సభ్యులను భారీ సంఖ్యలో తొలగించారని అలువాల గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణమే విచారించాలని ఏపీవోను ఆదేశించాను. వారం రోజుల్లో విచారించి, జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి తొలగించిన వారికి తిరిగి జాబ్ కార్డులను అందజేస్తాం.

హెచ్‌ఎంల జాబ్ చార్ట్ ప్రకటించాలి : ఎపి ఎంటిఎఫ్

ప్రజాశక్తి - ఆదోని

ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల జాబ్ చార్ట్ ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమైక్య ఆదోని అధ్యక్షులు అనిల్ కుమార్, కార్యదర్శి గుర్రప్ప కోరారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయుల పోస్టును మంజూరు చేసిందన్నారు. పిఎస్ హెచ్‌ఎం పోస్టులను అర్హులైన ఎస్‌జిటి, స్కూలు అసిస్టెంట్ల ద్వారా భర్తీ చేసినట్లు చెప్పారు. ప్రైమరీ పాఠశాలలకు ప్రత్యేకంగా యుడైస్ కోడ్‌లు లేకపోవడం, పిఎస్ హెచ్‌ఎంల జాబ్‌చార్ట్ ప్రకటించకపోవడంతో గందరగోళం నెలకొందన్నారు. యుడైస్ కోడ్ ప్రత్యేకంగా ప్రకటించాలని, హెచ్‌ఎంల జాబ్ చార్ట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాయకులు జంగం బసవరాజు, బడుగు బసవరాజు, ఎల్లాగి, నాగేశ్వర నాయుడు, సురేష్ కుమార్, రాముడు ఉన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ఉరుకుందలో వేలం పాటలు వాయిదా

- దేవాలయ డిప్యూటీ కమిషనర్ వాణి

ప్రజాశక్తి - కౌతాళం

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో భక్తులు సమర్పించే తలనీలాలు పోగు చేసుకోవడానికి ఈ–టెండర్ షీల్డ్ టెండర్, బహిరంగ వేలం పాటలు దేవదాయ శాఖ అధికారులు ఆహ్వానించారు. సోమవారం వేలంపాట దక్కించుకోవడానికి పాటదారులు తరలి వచ్చారు. అనివార్య కారణాల వల్ల అధికారులు రాకపోవడంతో పాటలు వాయిదా వేస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ వాణి పేర్కొన్నారు. సిఐ అశోక్ కుమార్, పర్యవేక్షకులు వెంకటేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

12న ప్రజా ఉద్యమ ర్యాలీ

- గోడపత్రికల ఆవిష్కరణలో ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు నిరసనగా వైసిపి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ ర్యాలీ చేపడుతున్నట్లు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని భీమా నిలయంలో ఈనెల 12న మంత్రాలయంలో నిర్వహించే ప్రజా ఉద్యమ ర్యాలీ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాలుగు మండలాల పార్టీ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పురుషోత్తం రెడ్డి, జిల్లా కార్యదర్శి సివి.విశ్వనాథ్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ చంద్ర శేఖర్ రెడ్డి, నాయకులు రమాకాంతరెడ్డి, సర్పంచి చంద్ర శేఖర్, హనుమాపురం పెద్దయ్య, దేవదానం, పరమేష్ పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

రచ్చుమర్రిలో కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - మంత్రాలయం

మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. సోమవారం మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ జరిగితే వచ్చే నష్టాలను వివరించారు. జడ్‌పిటిసి మజ్జిగ గోవిందమ్మ, సర్పంచి మేకల సుజాత, ఉప సర్పంచి ఉరుకుందు, ఎంపిటిసి మజ్జిగ నర్సమ్మ, కోసిగి జయమ్మ, మాజీ వైస్ ఎంపిపి వెంకోబా, రోగప్ప, మజ్జిగ బొజ్జప్ప, శ్రీనివాసులు, నారాయణ, లక్ష్మప్ప, దుబ్బన్న, జట్టి వీరేష్, శంకరప్ప, కురువ ఈరన్న, నాగేష్, రాజు, భీమా, పెద్దయ్య పాల్గొన్నారు.



సంతకాల సేకరణ చేపడుతున్న నాయకులు

పార్టీ కోసం పని చేసిన వారికి పదవులు

- టిడిపి ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి
- రైతు శ్రేయస్సు కోసం కృషి చేస్తా
- మార్కెట్ యార్డు ఛైర్మన్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - ఆలూరు

పార్టీని నమ్ముకుని అభివృద్ధికి కష్టపడిన వారికి పదవులు తనంతటా అవే వస్తాయని టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి తెలిపారు. సోమవారం ఆలూరు మార్కెట్ యార్డులో టిడిపి ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ బిల్లేకల్ వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ మల్లెపల్లె రంగడు, 13 మంది పాలక మండలి డైరెక్టర్లతో మార్కెట్ యార్డు సెక్రటరీ సుజాత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథిగా జోనల్ ఇన్‌ఛార్జీ, ఎపి సీడ్స్ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, ఆలూరు అబ్జర్వర్ గంజి నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్ మాట్లాడారు. ఆలూరు అభివృద్ధికి, టిడిపి బలోపేతానికి వైకుంఠం కుటుంబం, టిడిపి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల కృషి ఫలితంగా నేడు పదవులు దక్కుతున్నాయని తెలిపారు. టిడిపి నుంచి ఇతర పార్టీలోకి ఎవరూ వెళ్లలేదని, గత వైసిపి నాయకులే ఇతర పార్టీలోకి వెళ్లారని చెప్పారు. ఇది తెలియకుండా ఎమ్మెల్యే తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. అబ్జర్వర్స్ ధర్మవరం సుబ్బారెడ్డి, నాగరాజు, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ బొజ్జమ్మ మాట్లాడుతూ... పార్టీ కోసం పని చేసిన ప్రతి నాయకుని, కార్యకర్తనూ గుర్తించి పదవులు ఇస్తున్నట్లు తెలిపారు. 2029 ఎన్నికల్లో ఆలూరులో ఎమ్మెల్యేగా వైకుంఠం జ్యోతిని గెలిపించి టిడిపి జెండా ఎగురవేసి అధినేతకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ... ఆలూరులో గ్రూపులకు తావివ్వకుండా టిడిపి గ్రూపేనని చాటి చెప్పాలన్నారు. బిల్లేకల్ వెంకటేశ్వర్లు సర్పంచిగా, ఎంపిపిగా, మండల కన్వీనర్‌గా ఉండి ప్రజలకు, పార్టీకి సేవలందించారని తెలిపారు. కేసులున్నా తలొగ్గకుండా ధైర్యంగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. ఆయన సేలను పార్టీ గుర్తించి వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి ఇచ్చినట్లు తెలిపారు. ఆలూరులో టిడిపి గత ఇన్‌ఛార్జీ వ్యక్తిత్వం వల్ల తక్కువ మెజార్టీతో వైసిపి గెలిచిందని, ఆలూరు ఎమ్మెల్యే ఓడినట్లేనని చెప్పారు. ఎమ్మెల్యే, తన అనుచరులతో అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఆలూరులో తిరగలేరని తెలిపారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ బిల్లేకల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... రైతుల శ్రేయస్సు కోసం మార్కెట్ యార్డు నిధులతో.. పాలకమండలి సభ్యులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తన సీనియార్టీని, సేవలను గుర్తించి మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా అవకాశమిచ్చిన అధిష్టానానికి, ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి, శివప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు వాసవీ కల్యాణ మండపం నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అభిమానులు ఏర్పాటు చేసిన గజమాలను క్రేన్ సహాయంతో నాయకులకు వేశారు. అక్కడి నుంచి మార్కెట్ యార్డుకు ర్యాలీగా చేరుకున్నారు. బిజెపి ఇన్‌ఛార్జీ వెంకట్రాముడు, జనసేన కోఆర్డినేటర్ రంజిత్, టిడిపి సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప, కృష్ణ యాదవ్, మండల కన్వీనర్లు అశోక్, షేక్షావలీ, విజయభాస్కర్, సుధాకర్, తిమ్మయ్య పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న సెక్రటరీ సుజాత



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైంది

- టిడిపి మండల అధ్యక్షులు ఖాసీంవలీ

ప్రజాశక్తి - నందవరం

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైందని టిడిపి మండల అధ్యక్షులు ఖాసీంవలీ తెలిపారు. సోమవారం మాచాపురం గ్రామంలో బదిలీ ఉపాధ్యాయులకు సన్మాన సభ నిర్వహించారు. మాచాపురం గ్రామంలో విధులు నిర్వహించి బదిలీ అయిన ఉపాధ్యాయులు రాముడు, శంకరయ్యను శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. వారు బదిలీపై వెళ్లడం బాధాకరమైన విషయమని చెప్పారు. బదిలీపై వెళ్లిన ప్రాంతంలో కూడా మంచి సేవలు అందించాలని కోరారు. సొసైటీ ఛైర్మన్ ధర్మపురం గోపాల్, టిడిపి నాయకులు వలీ, ఉదయ్ గౌడ్ పాల్గొన్నారు.



బదిలీ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు

మంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి నిమ్మల రామానాయుడు మంత్రాలయం వస్తున్న నేపథ్యంలో ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. అబోడే హోటల్ విస్తరణలో భాగంగా భూమిపూజకు మంత్రి రానున్నారు. సోమవారం తహశీల్దార్ కె.రమాదేవి, ఆర్ఐ జనార్ధన్, అబోడే హోటల్ మేనేజర్ రజనీకాంత్‌తో కలిసి శంకుస్థాపనకు సంబంధించిన స్థలాన్ని చూసి వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన పర్యాటక కేంద్రాల అభివృద్ధిలో భాగంగా సుమారు రూ.97 కోట్లతో నిర్మించ తలపెట్టిన టూరిజం భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ విధానంతో ప్రారంభించనుండగా మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. కలెక్టర్ సిరి, టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పాల్గొంటారని చెప్పారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఆరా

ప్రజాశక్తి - చిప్పగిరి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయని ట్రెయినీ కలెక్టర్లు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం చిప్పగిరిలో ఎంపిడిఒ అల్లా బకాష్ ఆధ్వర్యంలో మినీ గోకులం షెడ్ల వల్ల కలిగే ఉపయోగాలు, వాటి వల్ల రైతులకు ఏ రకంగా లబ్ధి చేకూరుతుందని రైతులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సేవల వల్ల మహిళలకు కలిగే ప్రయోజనాలను మహిళల దగ్గరకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొదుపు మహిళలతో సమావేశం నిర్వహించి పొదుపు వల్ల కలిగే లాభాలను అడిగి తెలుసుకున్నారు. చిప్పగిరిలో పశు వైద్యశాలను సందర్శించి పశుసంపద ఎలా ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఒ శ్రీరామ్ ప్రవీణ్, ఏపీవో జుబేర్ అహ్మద్, పశు వైద్యాధికారి దినకర్ బాబు, ఎపిఎం శివయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఈరమ్మ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ట్రెయినీ కలెక్టర్లు

ఉషోదయ సేవలపై ఆరా

ప్రజాశక్తి - హోళగుంద

ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ సేవా కార్యక్రమాలపై ట్రెయినీ కలెక్టర్లు శివం సింగ్ (ఉత్తరప్రదేశ్), శివాని (ఉత్తర ప్రదేశ్), శివ నేందరన్ (తమిళనాడు), మైఖేల్ (కేరళ), నిదియ (కేరళ), ఆల్ఫ్రెడ్ (కేరళ) ఆరా తీశారు. సోమవారం హోళగుందలో ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలను దగ్గరుండి చూసి నోట్ చేసుకున్నారు. ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ అంటరానితనం, భూమి, బాల కార్మికుల నిర్మూలన, స్త్రీ పురుష లింగ సమానత్వం, వలసలు నివారించడం, ఉపాధి కల్పన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ.. ప్రస్తుతం హోళగుంద, హాలహర్వి మండలాల్లో వలస విద్యార్థుల కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు సీజనల్ హాస్టళ్లు నిర్వహిస్తున్నట్లు ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు వివరించారు. సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలను నోట్ చేసుకొని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వారు తెలిపారు. ఎంఇఒలు సుధారాణి, కబీర్ సాహెబ్, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ సమన్వయ కర్త రవిశంకర్, ఉపాధ్యాయులు రామదాస్, సిఆర్‌పిలు లక్ష్మప్ప, రేణుక, తుకారాం పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON' BLE IV ADDL DIST. JUDGE :: KURNOOL: E.P.No: 221/2023 in A.A. No.268/2012

Between:
M/s Shriram Finance Ltd,.
Represented by its GPA Holder.
Claimant/Decree Holder

-Versus-

Mr.T.Noor Ahemad Khan and another.
...Respondents/Judgment Debtors
Mr. 1. T.Noor Ahemad Khan
S/o.T.Hussain Khan
H. No: 3-113-B, Stantanpuram
Balaji Nagar, Kurnool District
2. S.Narendra Babu
S/o.S.Satya Narayana
H.no: 45-142-A78, Venkata ramana Colony
Kurnool District. ...JDR' S

1,2 వ ప్రతివాదులకు ఆర్డర్ 21 రూల్ 37 నోటీసు :

పై నంబర్ అమలు అర్జీ (E.P.) లో వాధి Dhr. అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 1,2 వ ప్రతివాదులైన (JDr.1&2) మీ పైనా ఆర్బిటేషన్ అవార్డును పొంది అవార్డు అమలు చేయమని కోరుతూ అమలు అర్జీ (E.P.) దాఖలు చేసి ఉన్నారు. పై అమలు అర్జీ నందు కోర్టువారు మీకు మీరున్న అడ్రసుకు order 21, Rule. 37, నోటీసులు ఎన్నిసార్లు పంపించిన ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా తిప్పి వెనుకకు పంపుతూ ఉన్నారు. కావునా పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా అభ్యంతరాలు వున్న యెడల పై కోర్టు వారి యెదుట 13-11-2025వ తేదిన ఉదయం 10:30 గంటలకు kurnool కోర్టు నందు హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు అర్జీ మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

తేది: 13.11.2025

**P.RAMAKRISHNUDU,
M.NARAYANA NAIK**
ADVOCAT FOR DHR KURNOOL

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), ఆదోని. S.O.P. 13/2024

Between:-
1). N. Kishore Kumar
2). N. Shruthi. ...Petitioners

Vs

NIL
To whom so ever it may concern. ...Respondant

To

జనరల్ నోటీసు టు పబ్లిక్

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేనగా పై తెలిపిన పిటీషనర్లు యొక్క తల్లి గారయిన లేట్ N. గుండమ్మ అలియాస్ హరిజన గుండమ్మ పేరు మీద ప్రామిస్సోరీ నోట్లు అప్పులను మొత్తమును రాబట్టుటకు ఆమె చనిపోయినందున పై కోర్టులో వారసులుగా Succession Certificate కొరకు పిటీషనర్లు దావా దాఖలు చేసియున్నారు. ఇందుకుగాను ఎవరికయినా ఆక్షేపణలు వున్న యెడల తేదీ: 19-12-2025 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు యందు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపవచ్చును. ఎవ్వరు హాజరు కానీ యెడల కోర్టు వారు పై దావాను పిటీషనర్ల పరముగా చేయబడును.

SCHEDULE

1). Promissory Notes lent by the mother of the Petitioners by name Late N.Gundamma alias Harijana Gundamma.

// కోర్టు వారి ఆర్డరు మేరకు //

వాయిదా తేదీ : 19-12-2025

**జి.సి.రంగన్న,
యస్.ప్రభాకర్,
జి.రాజేష్,**
Advocate for Petitioners,
ఆదోని-518301.

**ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి కోర్టులో : కర్నూలు
I.A.No.1827/2024 In AS /25**

మింగి శంషీర్ బాషా S/o లేట్ ఎం.సుభాన్
ఇంటి నెంబర్ 4-420-1, బొల్లవరం గ్రామం,
కర్నూలు జిల్లా. ...అర్జీదారు

వర్సెస్

1) అబ్దుల్ వహీబ్ తండ్రి చెంచెన్న గౌడ్
లక్ష్మీపురం గ్రామం, పగిడాల మండలం,
నంద్యాల జిల్లా. R6
మింగి రహమత్ బి W/o లేట్ సుభాన్
లక్ష్మీపురం గ్రామం, పగిడాల మండలం,
నంద్యాల జిల్లా. R8
3) మింగి రమేజాబి D/o ఎం.సుభాన్ W/o రెడ్డి బాబు,
గణేష్ నగర్, కర్నూలు. R9
...రెస్పాండెంట్లు

ఇందుమూలంగా పై నెంబర్ గల అర్జీలో రెస్పాండెంట్లు 6,8,9 అయిన మీకు తెలియజేయు విషయం కర్నూలు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో ఒ.ఎస్ 213/11లో 19-2-18వ తేదీన ఇచ్చిన తీర్పుపై అపీలు చేసుకొనుటకు జరిగిన 2353 రోజుల ఆలస్యమును మన్నించమని అర్జీదారు పై కనపరిచిన కోర్టులో అర్జీ దాఖలు చేసి ఉన్నాడు. ఈ విషయమై రెస్పాండెంట్లు 6,8,9 అయినా మీకు పలుమార్లు నోటీసులు పంపిన మీకు ముట్టనందున పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయుచున్నాము. సదరు విషయమై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నాయెడల 17-11-25వ తారీకున ఉదయం 10:30 గంటలకు పై కనబరిచిన కోర్టులో హాజరై తెలుపుకున్న వచ్చును. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

ఎ. చంద్రమౌళేశ్వర్ రెడ్డి,
అడ్వకేట్, కర్నూలు.
సెల్ నెంబర్ : 9440014281

**IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) ADONI.
I. P. No 4/2025.**

Between:
బండి జమీర్ బాష. ...PETITIONER

// VS //

1.కె.రంజిత్ కుమార్ S/o రాఘవేంద్ర, హిందూ, వయస్సు సుమారు 40 సంవత్సరాలు, వ్యాపారి, పత్తికొండ నివాసి, కర్నూలు జిల్లా, సెల్ నెం.9966699054.
2.మాల సూరి @ మాల సురేష్ S/o మాల నాగన్న హిందూ, వయస్సు సుమారు 38 సంవత్సరాలు, వ్యాపారి, హొసూర్ పోస్ట్, పత్తికొండ, కర్నూలు జిల్లా, సెల్ నెం.6281777340.
3. ఆనంద్ S/o తెలియదు, హిందువు, సుమారు 36 సంవత్సరాలు, హమాలీ, డోర్ నెం.20వ వార్డు S.V. సుబ్బారెడ్డి కాలనీ పత్తికొండ, కర్నూలు జిల్లా, సెల్ నెం.9701310135.
4. నరసింహులు S/o తెలియదు, హిందువు, వయస్సు సుమారు 34 సంవత్సరాలు, వ్యాపారం, డోర్ నెం.20వ వార్డు S.V. సుబ్బారెడ్డి కాలనీ, పత్తికొండ, కర్నూలు జిల్లా, సెల్ నెం.9959510152.
5. మంగలి సీతారాముడు S/o తెలియదు, హిందువు, సుమారు 32 సంవత్సరాలు, హమాలీ, పత్తికొండ నివాసి, కర్నూలు జిల్లా, సెల్ నెం. 70326109219
6. మంగలి ప్రకాష్ S/o హిందువు, తెలియదు, వయస్సు సుమారు 30 సంవత్సరాలు, వ్యాపారం, పత్తికొండ నివాసి, కర్నూలు జిల్లా, సెల్ నెం.7032610921.
7. శ్రీమతి అనుసూయమ్మ W/o. తెలియదు, హిందువు, సుమారు 30 సంవత్సరాలు వయస్సు, వ్యాపారం, డోర్ నెం.20వ వార్డు S.V. సుబ్బారెడ్డి కాలనీ పత్తికొండ, కర్నూలు జిల్లా నివాసి.
8.నలకదొడ్డి మస్తానప్ప S/o. తెలియదు, హిందువు, వయస్సు 30 సంవత్సరాలు, వ్యాపారం, సమీపంలోని అయ్యప్ప కాంప్లెక్స్ దగ్గర, పత్తికొండ, కర్నూలు జిల్లా.
9.మాల సుంకులమ్మ D/o మాల నాగన్న, హిందూ, వయస్సు సుమారు 28 సంవత్సరాలు, హొసూరు గ్రామ నివాసి, పత్తికొండ మండలం, కర్నూలు జిల్లా.
10. మాల నాగన్న, S/o తెలియదు, హిందూ, వయస్సు సుమారు 55 సంవత్సరాలు, హొసూరు గ్రామ నివాసి, పత్తికొండ మండలం, కర్నూలు జిల్లా.
...RESPONDENTS

జనరల్ నోటీస్ టు పబ్లిక్

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా పైన తెలిపిన పిటిషనర్ అయిన బండి జమీర్ బాషా గౌవరనీయులైన సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆదోనిలో పైన కనపరిచిన రెస్పాండెంట్స్ పై దివాలా దావా దాఖలు చేసియున్నారు. కావునా ఎవరికైనా ఇందుపైకి ఆక్షేపణలు మరియు అభ్యంతరములు గాని ఉన్న యడల తేది : 13-11-2025 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ముందు స్వయంగా కాని వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలువపవచ్చును. ఎవ్వరూ హాజరు కాని యడల పై కోర్టు వారు కేసును పిటిషనర్/ దివాలదారుని పరముగా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 13-11-2025

S.B. SURAJAN NABI, M.B.A, LL.B.
P.HUSSAINSANI, JOURNALISIM, LL.M.
ADVOCATES, ADONI / PATTIKONDA.
CELL: 9490221433 / 9346807746
పిటీషనర్ తరపున న్యాయవాదులు

**IN THE COURT OF THE II-ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KURNOOL
O.S.NO. 98 OF 2023**

1.Smt Madas Meramma @ Mary and onothers. ...Plaintiffs

Versus

1.Perumala Kunti Babu @ Mesalamani and Others. ...Diffendant

Suit Summons to D2 to D4 and D7 to D11

2) Smt Perumala Lakshmi Devi W/o late Prakash, Hindu, House-wife, aged about 42 years, R/o 5-1, Milatari Colony, Nandanapalle, Kurnool Mandal, Kurnool District.
3) Smt Perumala Suvarthamma W/o late Raju, Hindu, House-wife, aged about 38 years, R/o 5-1, Milatari Colony, Nandanapalle, Kurnool Mandal, Kurnool District.
4) Smt Venkateswaramma W/o late Perumala William, Hindu, House-wife, aged about 36 years, R/o 5-1, Milatari Colony, Nandanapalle, Kurnool Mandal, Kurnool District.
7) Alla Bakash, Hindu, aged about 50 years, coolie,
8) Shafi, Hindu, aged about 40 years, coolie, Rajamma Dio Deva Sikhamani died rep. by her legal heirs
9) Smt Vijayamma, Hindu, aged about 32 years,
10) Smt Pinki, Hindu, aged about 29 years,
11) Smt Pappi, Hindu, aged about 27 years, S.No.6 to 11 R/o R/o 5-1, Milatary Colony, Nandanapalle Village, Kurnool Mandal, Kurnool District.

పై నెంబర్ దావాలో వాదులు ఈక్రింది అంశముల పైన, ప్రతివాదులపైన దావా దాఖలు చేసినారు. అంశములు 1 నుండి 4
(a) for partition and separate possession of the plaintiffs' 1 & 2 are entitled 1/5th share each i.e, out of the one share of late Suvarthamma, who was the first wife of late Devashikamani being the legal heirs (Plaintiffs 1 & 2) in the plaint schedule properties
(b) for declaration to declare the document i.e., regd. sale deed vide document No. 10293/2004, dated: 16-09-2004, as null and void.
(e) for consequential injunction restraining the defendants from alienating the plaint schedule properties to the third parties
(f) for costs of the suit;
1 నుంచి 4 మరియు 7 నుంచి ప్రతివాదులు అయిన మీకు ఆక్షేపణ ఉన్న 25-11-2025 తేదిన పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

షెడ్యూలు 1 నుంచి 5 ఐటములు

Item No.1:
Land situated in Kurnool Division, Kurnool Sub-Division, Kurnool Mandal, Rudravam Majira, Nandanapalli Panchayat, Rudravam Village in Sy.No.693/3E to an extent of Ac. 1.81 cents with the following boundaries:
East: Land of Guni Sikhamani and others
West:Lands of P.Ramudu and thumu kaluva
North: Land of Rami Reddy
South: Land of D. Subbanna and thumu kaluva
Market Value Rs:18, 10,000/-

Item No.2:
Land situated in Kurnool Division, Kurnool Sub-Division, Kurnool Mandal, Rudravam Majira Nandanapalli Panchayat, Rudravam Village in Sy. No.737/3E to an extent of Ac.0.52 cents with the following boundaries:
East:Cheruvu Katta
West:Land of Vali Saheb
North: Land of Smt Savitrimma
South: Land of John Paul
Market Value Rs:5,20,000/-

Item No.3:
Land situated in Kurnool Division, Kumool Sub-Division, Kurnool Mandal, Rudravam Majira Nandanapalli Panchayat, Rudravam Village in Sy. No.714 to an extent of Ac.0.78 cents with the following boundaries:
East:Land of Jayaraju
West:Land of Smt Mohiddin Bi
North: K.C.Canal
South: Forest area
Market Value Rs:7,80,000/-

Item No.4:
Land situated in Kurnool Division, Kurnool Sub-Division, Kurnool Mandal, Rudravam Majira Nandanapalli Panchayat, Rudravam Village in Sy. No.703/1E to an extent of Ac.0.64 cents with the following boundaries:
East:Cheruvu Katta
West:Land of Vali Saheb
North: Smt M. Savithramma
South: Land of K.Prasanna
Market Value Rs:6,40,000/-

Item No.5:
Land situated in Kurnool Division, Kurnool Sub-Division, Kurnool Mandal, Rudravam Majira Nandanapalli Panchayat, Rudravam Village in Sy. No.712/2 to an extent of Ac. 1.38 cents with the following boundaries:
East:Land of C.H.Gopal
West:Lands of Ranemma, Smt Rajamma and Ramachandrudu etc., North: K.C.Canal & Porambuku land.
South: Land of Vengal Reddy.
Market Value Rs: 13,80,000/-

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 25-11-2025

**సయ్యద్ యం.డి.మీర్‌సాఖాన్,
ఐ.గోపాల్ శెట్టి,**
వాదులపరం అడ్వకేట్లు, కర్నూలు.

జిజిహెచ్‌లో మధుమేహంపై అవగాహన

మధుమేహంపై అవగాహన కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ చిట్టినరసమ్మ

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్ : ప్రపంచవ్యాప్తంగా మధుమేహం ఒక పెద్ద ఆరోగ్య సమస్యగా మారిందని ప్రజలు తమ శారీరక మానసిక సామాజిక ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని అప్పుడే మధుమేహానికి దూరంగా ఉండటం అదుపులో ఉంచుకోగలరని కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ అన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీలో మధు మేహంపై సిఎంఇ ప్రోగ్రాం నిర్వహించామన్నారు. ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ మధుమేహం నియంత్రణ అంటే కేవలం చక్కర తగ్గించడం ఒక్కటే కాదని తీసుకునే ఆహారం మానసిక ప్రశాంతత సామాజిక పరిస్థితులు ప్రభావితం చేస్తాయని ఆమె అన్నారు. సూపరిండెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మధుమేహంపై అవగాహన అవసరమని, ఇది శరీరంలోని అనేక భాగాలపై ప్రభావం చూపుతుందని అన్నారు. ప్రతిరోజు వ్యాయామం, జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండటం, అవసరానికి తగ్గట్టుగా ఆహారం తీసు కోవడం చేయాలని తెలిపారు. రిటైర్డ్ సూప రిండెంట్ డాక్టర్ తిరుమలాచారి, ఎండో క్రైనాలజీ డాక్టర్ బీట్రైస్‌లు డయాబెటిక్స్ గురించి వివరించారు. ఎండో క్రోనాలజీ విభాగతిపతి డాక్టర్ శ్రీనివాసులు, హైదరాబాద్ నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎండోక్రైనాలజీ విభాగం ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ ఎం.బీట్రైస్ హన్నీ, వైద్యులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో జిల్లాలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఢిల్లీలో ఎర్రకోట దగ్గర భారీ పేలుడు నేపథ్యంలో జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. జిల్లా లో ఏకకాలంలో ముమ్మరంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఎస్‌పి ప్రజల భద్రత , శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా కర్నూలు, గుత్తి పెట్రల్‌బంక్ దగ్గర సోమవారం ఆకస్మికంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. భారీ పేలుడు సంఘటన నేపథ్యంలో, ఎస్‌పి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు బృందాలు విస్తృతంగా వాహన తనిఖీలు ముమ్మరం చేశారు.

విద్యారంగ సమస్యల పరిష్కరించాలి

-పిపిపి విధానాన్ని రద్దు చేయాలి -ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నా సర్

-కర్నూల్ లో ఎఐఎస్‌ఎఫ్ బస్సు జాత

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్‌జీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలో పిపిపి విధానాన్ని రద్దు చేయాలన్నారు. సోమవారం ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు సిపిఐ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్ సమీపంలో జిల్లా అధ్యక్షులు డి.సోమన్న అధ్యక్షతన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి వలరాజు, నాసర్‌జీ మాట్లాడుతూ పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.6400 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేసిందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గగ్గోలు పెట్టిన విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు అదే బాటలో నడుస్తున్నారన్నారు. ప్రభుత్వ వసతిగృహాలలో విద్యార్థులకు నాణ్యమైన వసతులు లేక సరైన ఆహారం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన

ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యను దూరం చేసే విధంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ నాయకులు పూలమాలలు వేసి స్వాగతాలు పలికారు. వామపక్ష విద్యార్థి నాయకులు భాస్కర్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి.శ్రావణి సంఘీభావం తెలిపారు. ఎఐఎస్‌ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి ఎన్.లెనిన్ బాబు, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, జిల్లా కార్యదర్శి షాబీర్‌బాష, జిల్లా ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గౌరవం

ఎంపి బస్తిపాటి నాగరాజు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

చదువుతోనే సమాజంలో గౌరవమర్యాదలు లభిస్తాయని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు నగరంలోని స్థానిక సంపత్ నగర్‌లోని గల ఉర్దూ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన చిల్డ్రన్స్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎంపి, విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలను తిలకించారు. ఎంపి మాట్లాడుతూ రైతు కుటుంబానికి చెందిన తాను చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకున్నానన్నారు. ప్రతి ఒక్కరు పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యారంగం బలోపేతానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవి. సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కెవి.సుబ్బారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సురేష్, లెక్చరర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలకు అప్రెంటిస్ మేళా వేదిక

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

యువత ఉపాధి అవకాశాలకు ప్రధానమంత్రి అప్రెంటిస్ మేళా వేదికగా నిలుస్తుందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. కర్నూలు జిల్లా గవర్నమెంట్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఉమెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హాజరయ్యారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో విద్యతో పాటు నైపుణ్యం అత్యంత అవసరమన్నారు. ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి, పరిశ్రమలలో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా ద్వారా విద్యార్థులు పరిశ్రమలలో తగిన శిక్షణ పొందుతూ, భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవచ్చన్నారు. ప్రతి యువకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దేశ అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందన్నారు. నైపుణ్యంతో కూడిన యువతే దేశానికి బలం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, అప్రెంటిస్‌షిప్ అవకాశాలు మన గ్రామీణ యువతకు ఒక పెద్ద వేదిక అవుతున్నాయన్నారు. ఈ మేళాలో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను చూపించి, కొత్త అవకాశాలను సృష్టించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ శిక్షణాధికారులు, అధ్యాపకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

పదిలో మంచి ఫలితాలు సాధించాలి

ఎఎస్‌డబ్ల్యుఒ కె. బాబు

ప్రజాశక్తి-పత్తికొండ : విద్యార్థులు ఇష్టంతో చదివి పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని పత్తికొండ ఎఎస్‌డబ్ల్యుఒ కె బాబు సూచించారు. సోమవారం పత్తికొండ పట్టణంలోని గర్ల్స్ హాస్టల్, నెంబర్ 2 బాలుర హాస్టల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులను మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగుదు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. చదువుకోడానికి ఏవైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని అన్నారు. హాస్టల్ వార్డెన్ పావని, వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

నాగ స్వామి నాయక్‌కు సౌత్ ఇండియా క్రాంతి అవార్డు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహించిన 'సౌత్ ఇండియా అవార్డ్స్ - క్రాంతి పురస్కార్ 2025' (సీజన్-2) అవార్డు , విద్యా రంగంలో విశిష్ట సేవలందించినందుకు బి- క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ సోమవారం అందుకున్నారు. ఈ అవార్డు ప్రదానోత్సవం ఆదివారం హైదరాబాద్, నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల టీచింగ్ , నాన్ టీచింగ్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఎన్‌టిఆర్ వైద్య సేవలు కొనసాగిస్తున్న ప్రయివేటు హాస్పిటళ్ల పేషంట్ల నుండి అదనపు వసూలు చేస్తున్నాయని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు. జిల్లా నాయకులు కె.భాస్కర్, నగర కార్యదర్శి వెంకటస్వామి మాట్లాడుతూ రోగాలను ఆసరాగా తీసుకుని విచ్చలవిడిగా లక్షలాది రూపాయలను దండు కుంటున్న ప్రైవేట్ హాస్పిటల్స్ కిమ్స్, ఓమిని, కామినేని, అమీలియా , ఇతర హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య అధి కారులు ఏ ఒక్క హాస్పిటల్ పై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గ మన్నారు. అదనపు డబ్బులు వసూలు చేస్తున్నటువంటి హాస్పిటల్స్‌ను వెంటనే సీజ్‌చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మద్దికేరలో పోస్టర్‌ను విడుదల చేస్తున్న వెంకటేశ్వర్లు, మల్లికార్జున

12న వైసిపి ప్రజా ఉద్యమ ర్యాలీ

ప్రజాశక్తి-మద్దికేర

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12న పత్తికొండలో జరగబోయే ర్యాలీలు జయప్రదం చేయాలని వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ మల్లికార్జున యాదవ్ తెలిపారు. సోమవారం మద్దికేర మండల కేంద్రంలో డిపిఎపి కమ్యూనిటీ హాల్‌లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోస్టర్లను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు వైద్య విద్యను, దూరం చేసే దిశగా దిక్కుమాలిన నిర్ణయం తీసుకుందని మండిపడ్డారు. దీనిపై కుల మత ప్రాంత పార్టీలకతీతంగా ప్రజా ఉద్యమంలో, పాల్గొనాలని కోరారు. భవితరాల భవిష్యత్తుకు దిక్సూచిగా మారనున్న వైద్య కళాశాలలు, ప్రైవేట్ పరం కాకుండా జరుగుతున్న, కోటి సంతకాల కార్యక్రమంలో మా సంతకం మన బాధ్యత అను విషయాన్ని గుర్తించాలన్నారు. జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి, వైసిపి నాయకులు శ్రీనివాసులు, పంచాయతీ సలహాదారులు బండారు ఆంజనేయులు, ఎంపిటిసిలు, ఆంజనేయులు చిట్టిబాబు, మాజీ ఎంపిటిసి విష్ణు ఎస్సీ సెల్ నాయకులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

కల్లూరు అర్బన్ 21 వ వార్డు కార్పొరేటర్ వైజా అరుణ వైజా బాలచంద్రారెడ్డి దంపతులు వారి స్వగృహంలో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై,పూజ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వైసిపి అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ, యువ నాయకులు కాటసాని శివ నరసింహారెడ్డి పాల్గొన్నారు. అనంతరం కల్లూరు అర్బన్ 19వ వార్డు గణేష్ నగర్ లో చంద్ర శేఖర్ రెడ్డి అయ్యప్ప స్వాములకు వారి నివాసంలో భిక్ష ను ఏర్పాటు చేశారు వారి ఆహ్వానం మేరకు పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భిక్ష కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని పాల్గొన్నారు రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.